జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 19-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8



## బండరామారం జడ్పీ పాఠశాలలో జీరో అడ్మిషన్లు,

# నలుగురు ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటు

**- జిల్లా విద్యాశాఖాధికారి చర్యలు - ఎఫ్ఏసీ హెడ్‌మాస్టర్ కు షోకాజ్ నోటీసు**

**తుంగతుర్తి, జూలై 18,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి మండలంలోని బండరామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రామీ)లో విద్యార్థుల నమోదు పూర్తిగా లేకపోవడం (జీరో ఎన్‌రోల్‌మెంట్), పాఠశాల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం, విద్యాశాఖ ఆదేశాలను అమలు చేయడంలో విఫలమవడం వంటి అంశాలను అత్యంత తీవ్రంగా పరిగణించిన జిల్లా విద్యాశాఖాధికారి

4



## మైనర్ బాలికపై

# అఘాయిత్యం

## ముగ్గురు అరెస్ట్..రిమాండ్

**ఫోక్స్ చట్టం కింద ముగ్గురు నిందితులు కటకటాల్లోకి**

**హాలియా,జూలై18(ప్రజా జ్యోతి) :** హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇంచార్జ్ సిఐ శ్రీనివాస్ ..

3 లో..



## పేద విద్యార్థినికి

# ఆర్థిక సహాయం

**- మాజీ ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి కుమారుడు**

**-జూలకంటి వేణు గోపాల్ రెడ్డి**

2 లో..






## మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి

# ఘనంగా జన్మదిన వేడుకలు

**నకిరేకల్: జూలై 18 ప్రజా జ్యోతి :** ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను నకిరేకల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్..

మిగతా 4లో...

నీట్ పరీక్ష ఫలితాలలో ఆణిముత్యంల మెరిసిన

# బీసీ గురుకుల విద్యార్థులు



3 లో..

# పోచంపల్లిలో వెంకీ-కళ్యాణ్ రామ్ షూటింగ్



భూదాన్ పోచంపల్లి, జూలై 18 (ప్రజాజ్యోతి): దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న తాజా చిత్రం 'వెంకీఅనిల్5' ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ తొలిసారిగా కలిసి నటిస్తున్న ఈ చిత్రంలో కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్, సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.ప్రస్తుతం ఈ సినిమాకు 'వెంకీఅనిల్5' అనే వర్కింగ్ టైటిల్ మాత్రమే ఉండగా, అధికారిక టైటిల్‌ను చిత్రబృందం ఇంకా ప్రకటించలేదు. కుటుంబ కథ, వినోదం, కామెడీ, భావోద్వేగాలు, యాక్షన్ అంశాల సమ్మేళనంగా పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపొందుతున్నట్లు సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇటీవల పూజా కార్యక్రమంతో ప్రారంభమైన ఈ సినిమా భూదాన్ పోచంపల్లి పరిసర ప్రాంతాల్లో షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. సంక్రాంతి--2027 సందర్భంగా చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే విడుదలైన 'కత్తి లాంటి ఐడియా' ప్రోమో వీడియోకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# అయ్యప్ప ఆలయ ట్రస్టు రద్దుచేయాలి



భూదాన్ పోచంపల్లి, జూలై 18 (ప్రజాజ్యోతి): పురపాలక కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో శనివారం పట్టణ ప్రజలు, అయ్యప్ప భక్తులు, గురుస్వాములు సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రస్తుతం ఉన్న ట్రస్టును రద్దు చేయాలని సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు.గతంలో దేవాలయానికి ఎలాంటి ట్రస్టు లేదని పేర్కొన్న వ్యక్తులే ఇప్పుడు ట్రస్టు ఉందని, అందులో తాము సభ్యులమని చెప్పడం సమంజసం కాదని పలువురు భక్తులు అభిప్రాయపడ్డారు. దేవాలయానికి సంబంధించిన ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తూ, ఆలయ అభివృద్ధి, పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని గ్రామ పెద్దలు, కుల సంఘాల ప్రతినిధులు, గురుస్వాములు, అయ్యప్ప భక్తుల సమక్షంలో ప్రస్తుత ట్రస్టును రద్దు చేయాలని నిర్ణయించారు.అదేవిధంగా, దేవాలయ అభివృద్ధి కోసం అందరి ఆమోదంతో, పారదర్శకంగా, సర్వసభ్యుల సమన్వయంతో నూతన కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

# మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



హుజూర్ నగర్, జూలై 18: (ప్రజా జ్యోతి):హుజూర్ నగర్ మండల మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ మండల నూతన కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులను శనివారం పట్టణంలోని టౌన్ హాల్ నందు ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా ఉస్తేల సీతారాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అంకతి కోటేశ్వరరావు, కోశాధికారిగా వడ్లమూడి మస్తాన్, ఉపాధ్యక్షుడిగా భోగాల నారాయణరెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలోసూర్యాపేట జిల్లా మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి,పీడీ కదిర బ్రహ్మారెడ్డి, కమిటీ సభ్యులు రేటోజు శ్రీకాంత్, ఇందిరాల రామకృష్ణ, సీనియర్ పీఈటీ లు నరేష్, బండారు సురేష్ కుమార్ ఆవుల సతీష్, రావిరాల అనిల్ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థిని కి ఆర్థిక సహాయం

## - మాజీ ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి కుమారుడు -జూలకంటి వేణు గోపాల్ రెడ్డి



పెన్ పహాడ్ జూలై 18 (ప్రజా జ్యోతి): మాజీ మంత్రి వర్యులు, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా,తెలంగాణ రాష్ట్ర సాధకులు కెసిఆర్ ప్రధాన అనుచరులు, తెలంగాణ ఉద్యమ నాయకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రధాత మాజీ మంత్రి, హ్యాట్రిక్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చీదెళ్ళ గ్రామానికి చెందిన షేక్ సమీర తండ్రి బాబు (లేట్) తన చిన్న తనంలో తండ్రిని కోల్పోయిన తాను సరస్వతి తల్లిని నమ్ముకుని తన తల్లి నసీమ కూలీ నాలి పని చేసుకుంటూ కూతురిని సూర్యాపేటలోని శ్రీనిధి కాలేజీ లో ఏం పి సి లో జాయిన్ చేపించారు. ఈ తరుణం లో గతంలో వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఫస్ట్ ఇయర్ & సెకండ్ ఇయర్ కలిపి మొత్తం 995/1000 మార్కుల తో స్టేట్ 2వ ర్యాంకు సాధించి అదేవిధంగా సూర్యాపేట జిల్లా మొదటి ర్యాంక్ తో జిల్లా మరియు తాను పుట్టిన గ్రామం చీదేళ్ళ కి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టి తన తల్లి పడ్డ కష్టాన్నికి ప్రతిరూపంగా ఈ యొక్క రిజల్ట్ ని బహుమతిగా అందించినందుకు మాజీ ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి కుమారుడు జూలకంటి వేణు గోపాల్ రెడ్డి ఆమెపై చదువుల కొరకు తన వంతుగా ఆర్థిక సహాయాన్ని ఆమె తల్లి అంద చేశారు. అదేవిధంగా గ్రామాన్ని రాష్ట్ర స్థాయి లో పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టినందుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ సర్పంచ్ తెలంగాణ రాష్ట్ర కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ పరెడ్డి సీతారాం రెడ్డి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మద్ది అంజి బాబు, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు జూలకంటి రాజశేఖర్ రెడ్డి, నలబోలు లింగారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు సొంటి శ్రీను, గొట్టిపర్తి జానకి రాములు, జాల నాగరాజు యాదవ్ (లడ్డు), లవకుమార్ రెడ్డి పందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి



హాలియా,జూలై18(ప్రజా జ్యోతి): వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని హాలియా మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి సూచించారు.శనివారం ఆయన స్థానిక విద్యుత్ సిబ్బందితో కలిసి మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ప్రధాన రహదారిలో పర్యటించి విద్యుత్ లైన్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు ఈదురు గాలులు వల్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడడం,వైర్లు తెగిపోవడం వంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.రోడ్లకు ఇరువైపులా విద్యుత్ తీగలకు ఆనుకోని ఉన్న చెట్ల కొమ్మలను వెంటనే నరికి వేయాలని, వంగిపోయిన స్తంభాలను సరి చేయడంతో పాటు తుప్పు పట్టిన స్తంభాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.ప్రజలు ఎక్కువగా తిరిగే వీధుల్లో విద్యుత్ వైర్లు వేలాడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.వర్షం పడే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెగిపడిన విద్యుత్ వైర్లను గమనిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలగకుండా విద్యుత్ శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎట్టకేలకు నకిలీ ఎరువుల కేసులను ఛేదించిన పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు



మఠంపల్లి జూలై 18 (ప్రజాజ్యోతి): మఠంపల్లి, మేళ్లచెరువు మండలాల పరిధిలోని వివిధ గ్రామాలలో గత మూడు రోజుల క్రితం విక్రయించి నటువంటి నకిలీ డి.ఏ.పి విషయం గూర్చి నమోదు అయిన ఫిర్యాదు పై నమోదైన ఎఫ్ ఐ ఆర్ లో భాగంగా పోలీస్ శాఖ హుజూర్నగర్ సీఐ చరమంద రాజు మరియు మఠంపల్లి వ్యవసాయ శాఖ అధికారి బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా చేపట్టిన విచారణలో భాగంగా కల్తీ డి.ఏ.పి,పొటాష్ మరియు వివిధ రకాల ఎరువులు అబ్దుల్లాపూర్ మండలంలోని పెద్ద అంబర్ పేట వద్ద త్రిమూర్తి ఎంటర్ప్రైజెస్ అనే పేరు గల ఎలాంటి అనుమతులు లేని కంపెనీ తయారు చేస్తుందని కనుగొనడం జరిగింది.అందులో సుమారు1.5 కోట్ల విలువగల వివిధ రకాల ముడి పదార్థాలు మరియు 50 లక్షల విలువగల ముద్రణ,తయారీ పరికరాలు మరియు ప్రముఖ కంపెనీల ఎరువుల బస్తాలను గుర్తించడం జరిగిందని,తయారీదారులు పరారీ లో ఉన్నందున ఇట్టి గోదాం నిల్వలను సీజ్ చేయడం జరిగింది.దీనికి సంబంధించిన విచారణ కొనసాగుతుందని మరియు నిందితులను కఠినంగా శిక్షించడం జరుగుతుందని తెలియపరిచినారు.

## నిధానపల్లిలో భూముల రీ-సర్వే కార్యక్రమం నిర్వహణ



**రామన్నపేట జూలై 18 (ప్రజా జ్యోతి):**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నిధానపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) లాల్ బహదూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నారాపాక మాధవి యాదయ్య మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి భూముల సరిహద్దులను ఖచ్చితంగా నిర్ధారించడం, భూ రికార్డులను పారదర్శకంగా రూపొందించడం ఈ రీ-సర్వే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రీ-సర్వే ప్రక్రియ పూర్తయితే భూ వివాదాలు తగ్గడంతో పాటు ప్రతి భూ యజమానికి స్పష్టమైన హక్కుల నమోదు జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులు, భూ యజమానులు తమ పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు తదితర భూ పత్రాలతో సర్వే బృందానికి సహకరించాలని సూచించారు. సర్వే అనంతరం ఏవైనా అభ్యంతరాలు లేదా సవరణలు అవసరమైతే నిర్ణీత గడువులో సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. ప్రజలకు ఖచ్చితమైన, పారదర్శకమైన భూ రికార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది శోభ, వెంకటేశ్వర్లు, స్వప్న, లక్ష్మీదేవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా నర్సిరెడ్డి, సింగిరెడ్డి మల్లారెడ్డి, రామన్నపేట పోలీసు సిబ్బంది, ఉపసర్పంచ్ కొండ అండాలు మల్లయ్య, వార్డు సభ్యులు బాషమల్ల అనిత, సంతోష్,వంగాల పూజిత,ఏకుల మల్లేష్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో చేనేత సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**నాంపల్లి, జూలై 18,(ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలోని నరసింహ స్వామి చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఎన్నికల అధికారి నాగిళ్ల మురళి నూతన అధ్యక్షురాలు శ్రీమతి నక్క యాదమ్మ భువనేశ్వర్‌తో పాటు ఉపాధ్యక్షుడు గంజి సంజీవ్, ప్రధాన కార్యదర్శి కోట లక్ష్మి అయ్యోధ్య, కోశాధికారి రుద్ర వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు, కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు నక్క చంద్రమౌళి గార్ల చే నూతన సంఘ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది నక్క రవీందర్ మాట్లాడుతూ సభ్యులంతా ఐక్యంగా పనిచేసి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలు,పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి జయప్రకాశ్, సంగెపు పరంధాములు, నక్క విద్యా సాగర్,పిల్లలమర్రి రంగయ్య, సిరిపోతు శ్రీరాములు, పున్న కోటేశ్వర్, కర్నాటి నాగరాజు, శిరందాసు కేశవులు, కర్నాటి మహాత్మా, కోమటి వెంకటేశం, కర్నాటి శ్రవణ్ కుమార్, కోమటి శేఖర్, కర్నాటి సాంబశివ, గుర్రం శ్రీనివాస్, కర్నాటి శ్రీహరి, సంగెపు లక్ష్మణ్, మల్లేష్ పాల్గొన్నారు.

## బండరామారం జడ్పీ పాఠశాలలో జీరో అడ్మిషన్లు, విధుల పట్ల నిర్లక్ష్యం ఫలితం నలుగురు ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటు


**- జిల్లా విద్యాశాఖాధికారి చర్యలు -- ఎఫ్ఏసీ హెడ్‌మాస్టర్ కు షోకాజ్ నోటీసు**





**తుంగతుర్తి, జూలై 18,(ప్రజా జ్యోతి):**
తుంగతుర్తి మండలంలోని బండరామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రానూ)లో విద్యార్థుల నమోదు పూర్తిగా లేకపోవడం (జీరో ఎన్‌రోల్‌మెంట్), పాఠశాల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం, విద్యాశాఖ ఆదేశాలను అమలు చేయడంలో విఫలమవడం వంటి అంశాలను అత్యంత తీవ్రంగా పరిగణించిన జిల్లా విద్యాశాఖాధికారి (ఐజూా) కీలక చర్యలు చేపట్టారు.పాఠశాలలో విద్యార్థుల నమోదు లేకపోవడంపై పలుమార్లు హెచ్చరికలు చేసినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో, ఎఫ్ఏసీ హెడ్‌మాస్టర్ ఎం.ఏ. హకీమ్ కు షోకాజ్ నోటీసు జారీ చేశారు.అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూలై 18 నుంచి అమల్లోకి వచ్చేలా నలుగురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.సస్పెండ్ అయిన ఉపాధ్యాయులు:పి. కోటయ్య -- స్కూల్ అసిస్టెంట్ (గణితం)కె. సుజాత -- స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)జి. గీత -- స్కూల్ అసిస్టెంట్ (బయోసైన్స్)కె. శ్రీనివాస్ నాయక్ -- ఎస్‌జీటీ (రా+u)సస్పెన్షన్‌కు ప్రధాన కారణాలు:పాఠశాలలో జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉండటం,విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టకపోవడం.గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించకపోవడం,విద్యాశాఖ అధికారులు ఇచ్చిన ఆదేశాలను పాటించకపోవడం,విధుల పట్ల నిర్లక్ష్యం, ప్రభుత్వపాఠశాలప్రతిష్ఠదెబ్బతినేలావ్యవహరించడం,ఉన్నతాధికార ుల ఆదేశాలను ధిక్కరించే విధంగా వ్యవహరించడం ఈ అంశాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించిన జిల్లా విద్యాశాఖాధికారి, ప్రభుత్వ పాఠశాలల పట్ల నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించబోమని స్పష్టం చేస్తూ బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెచ్చరికగా మారగా, విద్యార్థుల నమోదు పెంపు, పాఠశాలల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యాశాఖ స్పష్టం చేసింది.

## మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా



**నకిరేకల్: జూలై 18 ప్రజా జ్యోతి :**
ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను నకిరేకల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజన్న కేక్ కట్ చేసి జగదీశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కట్టంగూరు మండల ప్రజల తరఫున ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, బీఆర్‌టీయూ అధ్యక్షులు సిలువేరు ప్రభాకర్, చల్ల కృష్ణారెడ్డి, ఊట్కూరి ఏడుకొండలు, గుండాల మల్లేష్, రేఖల రాజు, ప్రభాకర్, రమేష్, చౌగోని శంకర్, చెరుకు వెంకటాద్రి, వంటేపాక సుందర్, కొండ కౌసల్య, మండలం పద్మ, సోషల్ మీడియా మండల బాధ్యులు సతీష్, అనంతల రాజశేఖర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.



## నూతన ఎస్సై బాలు నాయక్‌కు ఎడవల్లి అఖిల్ రెడ్డి ఘనసన్మానం

**పెన్ పహాడ్, జూలై 18 (ప్రజాజ్యోతి):**
పెన్ పహాడ్ మండల నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన బాలు నాయక్‌ను ఎడవెల్లి సంజీవరెడ్డి ఫౌండేషన్ అధినేత ఎడవెల్లి అఖిల్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పొట్లపహాడ్ గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లిన అఖిల్ రెడ్డి, నూతన ఎస్సైకి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎడవెల్లి అఖిల్ రెడ్డి మాట్లాడుతూ..మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు తమ ఫౌండేషన్ తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని నూతన ఎస్సైకి భరోసా ఇచ్చారు. మండల



అభివృద్ధికి, ప్రశాంత వాతావరణానికిపోలీసులకృషి భినందనీయమన్నారు.అనంతరం ఎస్సై బాలు నాయక్ మాట్లాడుతూ మండలంలో చట్ట వ్యతిరేక పనులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎడవెల్లి అఖిల్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉప సర్పంచ్ గంగారపు సురేష్, మేకపోతుల నవీన్, శ్రీఎల్లంల యాదగిరి, మేకపోతుల సుందర్,షేక్ సలీం, మేకపోతుల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష ఫలితాలలో ఆణిముత్యంల మెరిసిన బీసీ గురుకుల విద్యార్థులు





**భువనగిరి,జులై 18(ప్రజాజ్యోతి):** నీట్ పరీక్ష ఫలితాలలో బీసి ప్రభుత్వ,గురుకుల విద్యార్థులు,అద్భుతమైన ర్యాంకులు సాధించినందుకు హృదయ,పూర్వక అభినందనలుతెలిపిన సెక్రెటరీ శివాజీ రాజ్ ప్రముఖ విద్యవేత్త శ్రీధర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో మన బీసీ గురుకుల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో అఖండ విజయం సాధించిన వార్త మమ్మల్ని ఎంతో సంతోషానికి గురిచేసింది ఎంతోమంది పేద, వెను కబడిన తరగతుల విద్యార్థులు,నేడు జాతీయ స్థాయి వైద్య విద్య ప్రవేశ పరీక్షలో మెరుగైన ర్యాంకులు సాధించడం నిజంగా గర్వించదగ్గ విషయమని అన్నారు.ఆర్థికంగా వెనుకబడిన,గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చాలనే మీ దృఢ సంకల్పం ఈ రోజు నిజమైందని గురుకులాల్లో కల్పించిన కార్పొరేట్ స్థాయి ఉచిత వసతులు,నాణ్యమైన శిక్షణ,అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణ మరియు విద్యార్థుల నిరంతర సంస్కరణల వల్లే ఈ అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.ఎంతోమంది పేద విద్యార్థుల డాక్టర్ కలలను నిజం చేస్తూ,వారి జీవితాల్లో విద్యా వెలుగులు నింపుతు న్నారని అన్నారు. అదే విధంగా మొదటి నుండి అధ్యాపకుల నేతృత్వంలో గురుకుల సొసైటీ తీసుకుం టున్న ప్రత్యేక శ్రద్ధ,వినూత్న విద్యా విధానాలు బీసీ గురుకులాల కీర్తిని దేశవ్యాప్తంగా నలుదిశలా చాటాయని అన్నారు. నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులు ప్రతిష్టా త్మకమైన మెడికల్ సీట్లు సాధించేలా వారిని తీర్చిది ద్దినందుకు,గురుకుల విద్యాసంస్థల సొసైటీకి మరియు దానికి అహర్నిశలు శ్రమిస్తున్న విద్యార్థుల కు ప్రత్యేక కృతజ్ఞతలు పాదాభివందనాలు తెలిపారు.అలాగే భవిష్యత్ నిరుపేద విద్యార్థులను ప్రజలను ఆదుకోవాలని పిలుపునిచ్చారు.

# ప్రీ-ప్రైమరీ నియామకాల సీనియార్టీ జాబితా విడుదల



**పాలకవీడు,, జూలై 18 (ప్రజా జ్యోతి):** పాలకవీడు మండల పరిధిలోని ఎంపి ఎస్ పాలకవీడు, ఎం పి పి ఎస్ జాన్ పహాడ్, ఎం పి పి ఎస్ శూన్యం పహాడ్ ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల నియామకాలకు సంబంధించి సీనియార్టీ జాబితాను విడుదల చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) ఇంజమూరి కాటయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియార్టీ జాబితాను మండల వనరుల కేంద్రం పాలకవీడు నోటీస్ బోర్డుపై ప్రజల పరిశీలన కోసం ప్రదర్శనకు ఉంచినట్లు చెప్పారు. సంబంధిత అభ్యర్థులు తమ పేరు, విద్యార్హతలు, మెరిట్ మార్కులు, రిజర్వేషన్ వివరాలు, ఇతర నమోదైన సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. జాబితాలో ఏవైనా తప్పులు, వివరాల్లో వ్యత్యాసాలు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే సంబంధిత ధ్రువపత్రాలతో నిర్ణీత గడువులోగా మండల విద్యాశాఖ కార్యాలయానికి లిఖితపూర్వకంగా తెలియజేయాలని కోరారు. అందిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం తుది సీనియార్టీ జాబితాను విడుదల చేసి, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా నియామక ప్రక్రియను చేపడతామని తెలిపారు.

# మైనర్ బాలికపై అఘాయిత్యం..ముగ్గురు అరెస్ట్..రిమాండ్

## ఫోక్స్ చట్టం కింద ముగ్గురు నిందితులు కటకటాల్లోకి



**హాలియా,జూలై18(ప్రజా జ్యోతి) :** హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇంచార్జ్ సిఐ శ్రీనివాస్ నాయక్ హాలియా ఎస్ ఐ సాయి ప్రశాంత్ వెల్లడించారు.పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 182/2026 క్రింద నిందితులపై ఫోక్సో కేస్ ను నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.కుపాస్ పల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ ఆది మల్ల అజయ్(25) గ్రామ శివారులో ఒంటరిగా ఉన్న మైనర్ బాలికను భయభ్రాంతులకు గురిచేసి రెండుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు.ఆ తర్వాత గుడిపల్లి గ్రామానికి చెందిన బండారు అఖిల్ (19) అనే యువకుడు కుపాస్ పల్లి కి చెందిన పేర్ల రమణ అలియాస్ రమణమ్మ మహిళా సహకారంతో బాధిత బాలికను తన ఇంటికి పిలిపించుకొని లైంగిక దాడికి పాల్పడ్డాడు.ఈ క్రమంలో రమణమ్మ బాధిత బాలికను అఖిల్ కు పరిచయం చేయడమే కాకుండా తన ఇంట్లోనే ఘాతుకం జరిగేందుకు సహకరించిందని పోలీసుల దర్యాప్తులో నిర్ధారణ అయింది. బాధితురాలి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు పక్కా సమాచారంతో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది.ఇంచార్జీ సిఐ బి.శ్రీను నాయక్,హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్ట్ చేశారు.కేసును త్వరితగతిన చేదించి నిందితులను కటకటాల్లోకి నెట్టిన పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# కామిశెట్టి దివ్యశ్రీని అభినందించిన ఎమ్మెల్యే రాజగోపాల్



**నాంపల్లి, జులై ,18(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొట్టమొదటి మార్కులు సాధించిన కామిశెట్టి దివ్యశ్రీ ఆమె పుట్టిన రోజు సందర్భంగా శనివారం మునుగోడు శాసనసభ్యులు హైదరాబాద్ లో తన నివాస గృహంలో శాలువాతో సన్మానం చేశారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి సంజీవ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు




**చింతలపాలెం, జూలై 18 (ప్రజా జ్యోతి):** మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను చింతలపాలెంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు మోర్తాల వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడు జగదీశ్ రెడ్డి అని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, సూర్యాపేట జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడిగా నిలిచారని కొనియాడారు. జగదీశ్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పెరుగు సుబ్బారావు, మాజీ ఎంపీటీసీ తోడేటి మహత్యం, షేక్ మైబల్లి, కందుల ముక్కంటి రెడ్డి, గోపిరెడ్డి, శివారెడ్డి, యర్రం శంబిరెడ్డి, మేడిశెట్టి నరసింహారావు, యర్రం లక్ష్మారెడ్డి, షేక్ రఫీ, షబిల్, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ డిక్లరేషన్ ఫారాలపై అవగాహన

## - మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్



**హాలియా,జూలై18(ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సర్ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ బీఎల్ఏ,బీఎల్ ఓ లతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు సర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అర్హులైన వారికి సంబంధించిన ఫారాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఎవరైనా తమ ఓట్లను తొలగించుకోవాలని భావిస్తే దానికి సంబంధించిన డిక్లరేషన్ ఫారాన్ని పూర్తిగా భర్తీ చేసి స్థానిక డిఎన్ఏ లేదా బిఎల్ఓ లకు అందజేయాలని సూచించారు.ప్రజలందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సురభి హరిబాబు,తోడేందుల రాజశేఖర్,బత్తుల కృష్ణ, రంగమ్మ,కుశాంత్ రెడ్డి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ-ప్రైమరీ నియామకాల సీనియార్టీ జాబితా విడుదల

**చింతలపాలెం, జూలై 18 (ప్రజా జ్యోతి):** చింతలపాలెం మండల పరిధిలోని ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల నియామకాలకు సంబంధించి 1:1 సీనియార్టీ జాబితాను విడుదల చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియార్టీ జాబితాను చింతలపాలెం జడ్పీహెచ్ఎస్ పాఠశాల కార్యాలయం నోటీస్ బోర్డుపై ప్రజల పరిశీలన కోసం ప్రదర్శనకు ఉంచినట్లు చెప్పారు. సంబంధిత అభ్యర్థులు తమ పేరు, విద్యార్హతలు, మెరిట్ మార్కులు, రిజర్వేషన్ వివరాలు, ఇతర నమోదైన సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. జాబితాలో ఏవైనా తప్పులు, వివరాల్లో వ్యత్యాసాలు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే సంబంధిత ధ్రువపత్రాలతో నిర్ణీత గడువులోగా మండల విద్యాశాఖ కార్యాలయానికి లిఖితపూర్వకంగా తెలియజేయాలని కోరారు. అందిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం తుది సీనియార్టీ జాబితాను విడుదల చేసి, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా నియామక ప్రక్రియను చేపడతామని ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు.

## రాచకొండ జయమ్మ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**నార్కట్‌పల్లి,జూలై18( ప్రజా జ్యోతి ):** నార్కట్ పల్లి గ్రామపంచాయతీ 13 వార్డుకు చెందిన రాచకొండ జయమ్మ కుమారుడు రామకృష్ణ చారి అనారోగ్య కారణంగా బాధపడుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను నార్కట్ పల్లి 13 వ వార్డు సభ్యులు మంటిపల్లి శ్రీనివాస యాదవ్ పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



## ప్రతి ఓటర్ బాధ్యతగా తమ ఓటును కాపాడుకోవాలి

### -మండల కో ఆర్డినేటర్ మీసాల ఉపేందర్



**పాలకవీడు, జులై 18(ప్రజా జ్యోతి ):**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్ ప్రోగ్రాంను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం పాలకవీడు మండలంలో విజయవంతం చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ మీసాల ఉపేందర్ తెలిపారు. శనివారం పాలకవీడు మండలంలోని హన్మయ్యగూడెం, నాగిరెడ్డి గూడెం, 58,59 బూత్ లలో సర్ ప్రోగ్రాం జాబితను పరిశీలించి మాట్లాడారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గంలో ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాంను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని తెలిపారు. అర్హులైన వారి ఓట్లను జాబితాలో ఉండేలా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఒక ఓటు కూడా మిస్ కాకుండా జాబితాలో ఉండేలా అధికారులు చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు.మండలంలో తమ పార్టీ ఏజెంట్లు, నాయకులు బూత్ లెవెల్ ఆఫీసర్లు కృషి తో,21287 ఓట్లకు గాను 17360 ఓట్లు 81.55 శాతం డిజిటలైజెసన్ పూర్తయినట్లు వెల్లడించారు.మిగిలిన ప్రతి ఓటర్ బాధ్యతగా తమ ఎన్యూమరేషన్ ఫాం సకాలంలో అందించి తమకు రాజ్యాంగంకల్పించినఓటుహక్కునుకాపాడుకొని,వినియోగించుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి గూడెం సర్పంచ్ మంద నాగయ్య, హన్మయ్య గూడెం ఉపసర్పంచ్ ఒంటెద్దు సైదిరెడ్డి, బి ఎల్ ఓ లు మణెమ్మ,దనమ్మ,కో ఆర్డినేటర్ పేరుమల్ల రమేష్, నాయకులు మల్గిరెడ్డి సైదిరెడ్డి, ఒంటెద్దు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారశాల శానిటేషన్ కార్మికుల సమస్యల పరిష్కరించాలి

**మహబూబాబాద్ , జులై 18 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)**




జిల్లా కేంద్రంలోని పెరుమళ్ళ జగన్నాథం భవనంలో శనివారం జరిగిన ప్రభుత్వ పారశాల కార్మికుల సమావేశంలో జిల్లా నాయకులు నెమ్మది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశానికి యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇసంపెల్లి సైదులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 27,000 మంది కార్మికులు ప్రభుత్వ పారశాల పనిచేస్తున్నారు వారికి ప్రభుత్వ పరంగా గుర్తింపునివ్వాలి కలిసి వేతన అమలు చేయాలి ఐడి కార్డులు జారీ చేయాలి గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నారు కనీసం కార్మికుల కష్టాన్ని గుర్తించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంటుందని తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా కనీస వేతనం అమలు చేసి కార్మికుల ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మంద మంజుల ప్రకాష్ శ్రీనివాస్ సునీల్ ఎల్లయ్య ఉమారాణి ఐలమ్మ హెచ్ వెంకన్న జ్యోతి రాధిక రేణుక తదితరులు పాల్గొన్నారు.

## హాలియాలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**హాలియా,జూలై18(సాక్ష్యం) :**
మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హాలియాలోని అనన్య వెంచర్ నందు ఘనంగా నిర్వహించారు.వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై కేక్ కట్ చేసి జగదీశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగదీశ్వర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో సంతోషంగా ఉండాలని తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేయాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ సలహాదారుడు ఆవుల పురుషోత్తం, కౌన్సిలర్ కడమంచి ప్రమీల శ్రీనివాస్,సర్పంచ్ లు కూన్ రెడ్డి భాస్కర్ రెడ్డి,షేక్ కరీం, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, కర్ణ నర్సిరెడ్డి,వడ్డే సతీష్ రెడ్డి,వర్ర వెంకట్ రెడ్డి, అన్నే పాక శ్రీనివాస్, కారం పూడి రాజు,చిట్టిప్రోలు



శ్రీనివాసులు,చాపల సైదులు, అంజాద్ ఖాన్ చల్లా కోటేష్ యాదవ్,మనాది పురుషోత్తం, రావుల నాగరాజు గౌడ్,అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### బారీగా బైక్ ర్యాలీ తీసిన కార్యకర్తలు -దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ....అంజిరెడ్డి





**పాలకవీడు, జులై 18(ప్రజా జ్యోతి ):**
సూర్యాపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం రోజున పాలకీడు మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంబ్రమాచ్చర్యాల నడుమ వైభవంగా నిర్వహించారు.వందల మంది కార్యకర్తలతో బైక్ ర్యాలీ తీసి నినాదాలు చేశారు.జాన్పహాడ్ దర్గాలో ప్రత్యేక పూజలు చేసి తమ నాయకుడు జగదీష్ రెడ్డి ఆరోగ్యంగా ఉండాలని , మరెన్నో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. తదుపరి బారి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాలకీడు మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి మాట్లాడుతూ.. తమ నాయకుడు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ,కాంగ్రెస్ పార్టీ అరాచక పాలనను ప్రతి నిత్యం ప్రశ్నించేందుకు భగవంతుడు మరింత శక్తిని ప్రసాదించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు పసుపులేటి సైదులు,మహబూబా అలీ, భూక్యా రాజశేఖర్,రామారావు,పట్ల నాగేశ్వర్ రావు,రూపావత్ వెంకటేశ్వర్లు,పి. లష్మినారాయణ, పి.సురేష్ ఎస్కే బాబు,రాంబాబు,రమేష్, భూక్యా నాగరాజు,బొడ్డుపల్లి భార్గవ్, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## అర్ధగిరి క్షేత్రం ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ

### - అధ్యక్షుడిగా బండారు సుధాకర్ (రాము) - ప్రధాన కార్యదర్శిగా మారం భాస్కర్ రెడ్డి

### - కోశాధికారిగా పాంపాటి శ్రీధర్ ఏకగ్రీవ ఎన్నిక



**కొండమల్లేపల్లి, జూలై 18 (ప్రజాజ్యోతి):**
కొండమల్లేపల్లి పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో మల్లెలగట్టుపై వెలసిన శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం (అర్ధగిరి క్షేత్రం) అభివృద్ధి లక్ష్యంగా నూతన ట్రస్టు కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ శాశ్వత ధర్మకర్తలు కుంభం మనోహర్ రెడ్డి సునీత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయి.నూతన కమిటీలో అధ్యక్షుడిగా బండారు సుధాకర్ (రాము), ప్రధాన కార్యదర్శిగా మారం భాస్కర్ రెడ్డి, కోశాధికారిగా పాంపాటి శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాల కల్పన, ధార్మిక కార్యక్రమాల విస్తరణకు కృషి చేసే వారితో త్వరలోనే పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ప్రకటిస్తామని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు బండారు సుధాకర్ (రాము), ప్రధాన కార్యదర్శి మారం భాస్కర్ రెడ్డి, కోశాధికారి పాంపాటి శ్రీధర్‌లను ఆలయ శాశ్వత ధర్మకర్త కుంభం మనోహర్ రెడ్డితో పాటు పలువురు పెద్దలు, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అలంపల్లి నరసింహ, మాజీ ఎంపీపీ రేఖ శ్రీధర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి, నాయిని మాధవరెడ్డి, మారం రవీందర్ రెడ్డి, జాలె నరసింహారెడ్డి, కేసాని లింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, ఊట్కూరి వేమన్ రెడ్డి, చెట్లపల్లి శ్రీనివాస్, నూతనగంటి ఈశ్వర్, దాచేపల్లి నరేందర్, తడకమళ్ల శ్రీనివాస్, దొడ్డి సుధాకర్, ఎలిమినేటి సాయి, ఏరుకొండ రాము తదితరులు పాల్గొన్నారు.

